క్లుప్తంగా

ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం



ఆర్మూర్‌టౌన్: పీఎం మోదీ ప్రభుత్వంతో దేశంలో అభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగొట గంగాధర్ అన్నారు. ఆర్మూర్‌లోని 30వ వార్డు ముదిరాజ్ గల్లీలో ఆదివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వంలో అన్ని సాధ్యమవుతాయని ప్రజలు విశ్వసిస్తున్నారని, రాబోయే కాలంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి కంకణం కట్టుకున్నారన్నారు. యువత ముందుకు వచ్చి బీజేపీ సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమన్నారు. బీజేపీ, మోదీ అభిమానులు 88000 02024కు మిస్‌కాల్ ఇచ్చి ఇంటింటికి తిరుగుతూ. సభ్యత్వాన్ని నమోదు చేయించా రు. నాయకులు సైదు ఎంజే రమేష్, బోండ్లగంగారెడ్డి, అర్జున, సతీష్, మహిపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజినీర్స్ డే



సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో ఆదివారం ఇంజినీరింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి ప్రిన్సిపాల్ నరసయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదే



బోధన్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదేనని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. పట్టణంలోని ఎస్‌బీ డిగ్రీ కళాశాలలో ఆదివారం డివిజన్ స్థాయి తెలంగాణ పోరాట వారోత్సవ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజావ్యతిరేక ప్రభుత్వ విధానాలపై, తమ హక్కుల కోసం పోరాడాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. అంతకుముందు ఏచూరి సీతారాం చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. నాయకులు శంకర్‌గౌడ్, యేశాల గంగాధర్, జంగం గంగాధర్, నన్నేసాబ్, దాసు, గోపి, పత్రి ఎల్లయ్య, షేక్ నజీర్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సిర్పలింగం తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళి



రుద్రూర్: కోటగిరి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు ఘన నివాళులు అర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. కమ్యూనిస్టుల ప్రాణ త్యాగాల ఫలితంగానే అప్పటి హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమైందని అన్నారు. ఈనెల 11 నుంచి 17వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ 76వ వారోత్సవ సభలు నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు విఠల్‌గౌడ్, నల్లగంగాధర్, బర్ల సునీల్ కుమార్, బుడాల రాములు, శరత్, గొడుగు హన్మాండ్లు, సంజీవ్, నాగేష్, సాయిలు పాల్గొన్నారు

మైనారిటీ కళాశాల పరిశీలన



రుద్రూర్: కోటగిరిలోని మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలను ఆదివారం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. కళాశాల గదులను, పరిసరాల శుభ్రతను పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థుల ప్రగతి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ ముబీన్ తదితరులు ఉన్నారు.

ఘనంగా నిమజ్జనం



మోపాల్‌లో శోభాయాత్రలో మహిళల కోలాటం



కొండూరులో వినాయకుడి శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



నగరంలోని వినాయకుల బావి వద్ద..

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఆదివారం గణేశుడి విగ్రహాల నిమజ్జనం ఘనంగా కొనసాగింది. అన్ని మండలాలు, గ్రామాల్లోని ప్రత్యేక మండపాల్లో గణనాథులకు నవరాత్రులు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనేపథ్యంలో పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలకు నిమజ్జనం చేశారు. విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో ఏర్పాటు చేసి, శోభాయాత్ర నిర్వహించారు. ఊరేగింపులో భక్తుల నృత్యాలు, కోలాటం, భజనలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానిక చెరువుల్లో వినాయకులను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. నగరంలోని వినాయక్‌నగర్ గణపతుల బావిలో పలువురు భక్తులు గణేశుడి విగ్రహాలను నిమజ్జనం చేశారు. అలాగే పలు గ్రామాల్లోని గణేశ్ మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు.





డిచ్‌పల్లి మండలంలో గణనాథులకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు



నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు



నగర శివారులోని బోర్గాం(పి)లో..



ఖానాపూర్‌లో..



నల్లగుట్టతండాలో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



అర్గుల్‌లో..



గడ్కోల్‌లో నైవేద్యాలు సమర్పిస్తున్న భక్తులు



నగరంలో అన్నదానం నిర్వహిస్తున్న భక్తులు



ఆనంద్ నగర్‌లో అన్నదానం..



హమాల్‌వాడిలో చిన్నారుల నాట్య ప్రదర్శన..



హైదరాబాద్‌లో పూజలు చేస్తున్న దాదన్నగారి విఠల్‌రావు



కోటగల్లిలో ఆకట్టుకుంటున్న అయోధ్య బాలగణేశుడి ప్రతిమ..



అంబేడ్కర్ కాలనీలో..



నగరంలోని ఆనంద్ యువజన గణేశ్ మండలిలో..



పడకల్‌లో గణేశుడి విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు



శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న యువకులు

సంక్షిప్తం

ఆర్థికసాయం అందజేత



ధర్పల్లి: మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన అయ్యర్ చంద్రశేఖర్ ఇటీవలే గుండెపోటుతో మరణించారు. బాధిత కుటుంబానికి ఆదివారం మృతుడి చిన్ననాటి మిత్రులు (దుబ్బాక జెడ్పీహెచ్ఎస్ 1991–92 ఎస్సెస్సీ బ్యాచ్) రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే గ్రామానికి రూ. 20వేల విలువైన సిమెంటు బెంచీలను వితరణ చేశారు. కోతి శేఖర్‌రెడ్డి, నూకల నర్సయ్య, జనార్దన్, వినీల్‌రెడ్డి, సదానందగౌడ్, లింబాద్రి, రామచందర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

20న సాయిబాబా ఆలయంలో వేలంపాట

నిజామాబాద్ రూరల్: మండలంలోని మాధవనగర్ సాయిబాబా ఆలయంలో ఈనెల 20న భక్తులు కొట్టిన కొబ్బరికాయలను పోగుచేయడానికి బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శ్రీరాంరవీందర్‌గుప్త ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.5వేలు కట్టి పాల్గొనాలన్నారు. ఉదయం 11గంటలకు వేలం ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

తిర్మన్‌పల్లిలో రక్తదాన శిబిరం



ఇందల్వాయి: మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో ఆదివారం యువజన సంఘాల ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ సిబ్బంది సుమలత, పోతన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జాడిజమాల్‌పూర్‌లో కంటి వైద్య శిబిరం

బోధన్: సాలూర మండలంలోని జాడిజమాల్‌పూర్ జీపీ కార్యాలయంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, అయ్యప్ప సేవా శాఖల ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు రోగులకు కంటి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్లబ్ ప్రతినిధులు కుమ్మరి పోశెట్టి, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

జేసీఐ ప్రతినిధికి సన్మానం



నిజామాబాద్ నాగారం: నగరానికి చెందిన జేసీఐ జోన్ 12 అధికారి జిల్కర్ నయన్‌ను హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో జేసీఐ ఇండియా అధ్యక్షుడు రీకేశ్ శర్మ జాతీయ పిన్‌తో సత్కరించారు. నికీల్ గుండా, మనోజ్ కుమార్‌కు ప్రశంసాపత్రాలను అందజేశారు. రమేష్ దడిగల, వినయ్ మెహతా, విధి గుప్తా, కిరణ్ బంటు, గోవింద్ కాంకాని, శ్రేయ దీక్షిత్, జయంత్ పాల్గొన్నారు.

మట్టిగణపతులను ప్రతిష్ఠించాలి



మోపాల్: రాబోయే సంవత్సరం మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని ఆదివారం మండలకేంద్రంలో లిటిల్ మార్క్స్ ఏకో ఫ్రెండ్లీ గణేష్ మండలి చిన్నారులు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చిన్నారులు అక్షర, ఆకృతి, హాస్య, హరినిలు పాల్గొన్నారు.

విగ్రహదాతకు సన్మానం

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలో ఆదివారం వీఆస్‌వస్ యూత్ గణేశ్ మండపం వద్ద వినాయక విగ్రహదాత, ఫిలిం డైరెక్టర్ తుమ్మల రమేశ్‌ను యూత్ సభ్యులు సన్మానించారు. అంతకుముందు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు 'విజయస్ఫూర్తి'



పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లో ఆదివారం ఆర్మూర్ మండల ప్రయివేటు స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్సెస్సీ విద్యార్థులకు విజయస్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి స్టేట్ రిసోర్స్ పర్సన్, పాఠ్యపుస్తక రచయిత చక్రవర్తుల శ్రీనివాస్, శశికలాదర్, గౌస్ పాషా ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పాఠ్యాంశాలను విశ్లేషణాత్మకంగా తెలియజేశారు. మండల అధ్యక్షుడు భరత్‌చంద్ర మల్లయ్య, కార్యదర్శి విద్య ప్రవీణ్, కన్వీనర్ శ్రీ భాషిత సుందర్, కాంతి గంగా రెడ్డి, మానస గణేష్, నలంద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వర్ని: మండల కేంద్రంలోని వడ్డేపల్లి హైస్కూల్‌లో ఆదివారం 2001– 2002 ఎస్సెస్సీ బాయ్స్ విద్యార్థులు తోటి సహోదరుల కుటుంబాలకు రూ. 60వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. బానోత్ రమేష్, మైశం శ్రీను, వడ్ల భాస్కర్, దండ్ల రాజు, గైని గోపి, శ్రీను, గణేష్ ,సాదక్, రవీందర్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌కు చెందిన కీర్తన గతంలో తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకుంది. ఈమేరకు ఆమె బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు ఫోన్‌ను రికవరీ చేశారు. ఆదివారం బాధితురాలికి ఫోన్‌ను అప్పగించారు. ఎస్సై నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా ప్రకటించాలి



నగరంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

నిజామాబాద్ రూరల్/నిజామాబాద్ సిటీ: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సెప్టెంబర్17న తేదీని తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రకటించి, అధికారింగా నిర్వహించాలని సీపీఐ నగర కార్యదర్శి ఓమయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఓమయ్య మాట్లడుతూ.. తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేయాలని ఎందరో యోధులు పోరాడి తమ ప్రాణాలు త్యాగాలు చేశారని గుర్తుచేశారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని బీజేపీ హిందూ–ముస్లిం పోరాటంగా వక్రీకరిస్తుందని మండిపడ్డారు. బీజేపీ నేతలు చరిత్రను తెలుసుకుని ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవంగా జరుపుతామనడం సరికాదన్నారు. ఆ రోజు సీపీఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తామని తెలిపారు. నాయకులు దేవేందర్, రాజశేఖర్, యూసుఫ్, రఫీక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన కాంగ్రెస్ నాయకులు



నిజామాబాద్ నుంచి బయలుదేరుతున్న నేతలు..



మహేశ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీశైలం

ఖలీల్‌వాడి: పీసీసీ అధ్యక్షుడిగా బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ హైదరాబాద్‌లో ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమానికి జిల్లా నుంచి కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్ తరలివెళ్లారు. మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మేయర్ సుజాత భర్త ఆకుల శ్రీశైలం, అంతరెడ్డి దేవేందర్ రెడ్డి, యమకంటి నరేందర్‌గౌడ్, ముత్యాల ప్రకాష్, గంగారెడ్డి, పుప్పల బాజన్న, పల్లికొండ రాములు, లతా కన్యరాం నాయక్, ఎంపీపీ పడకండి సాయి రెడ్డి, మల్లెపూల సుమగౌడ్, ఎత్తండి మధుసూదన్‌రెడ్డి, ఉప్పులపు సంతోష్, నల్ల హరీష్‌రెడ్డి, నల్ల నరేష్‌రెడ్డి, నల్ల రాజురెడ్డి, కిషన్, పార్టీ కార్యకర్తలు, మూడో కల్లు డిపో గీతా కార్మికులు రాజాగౌడ్, తిరుమలేశ్వర్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గడ్డం లక్ష్మణ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

పీడీఎస్‌యూ లోగో ఆవిష్కరణ



నిజామాబాద్‌అర్బన్: నగరంలో ఆదివారం పీడీఎస్‌యూకు 50 వసంతలు నిండిన సందర్భంగా లోగోను ఆవిష్కరణ చేశారు. పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలపై, నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం, విద్య ప్రయివేటీకరణ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం పోరాడుతూ వస్తుందన్నరు. అక్టోబర్ 24న జరిగే శతాబ్ది ఉత్సవ సభను కార్యకర్తలు జయప్రదం చేయాలని కోరారు. పరుచూరి శ్రీధర్, దాసు, పోచయ్య, పురుషోత్తం, అరుణ, ఆకుల నారాయణ, రమేష్, సరిత, అన్వేష్, రవి, గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్, ప్రిన్స్, రవీందర్, నిఖిల్, శివసాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్‌ఫేర్



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని విజయ పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన సైన్స్‌ఫేర్ ఆకట్టుకుంది. ఈసందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలు ప్రదర్శించారు. సహజ వ్యవసాయం–ఆరోగ్యం, పరిశుభ్రత, వనరులు–వ్యర్థాల నిర్వహణ, విపత్తు నిర్వహణ, రవాణ, కమ్యూనికేషన్, గణిత నమూన, గణన వంటి అనేక ప్రదర్శనలు ప్రదర్శించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. అంతకుముందు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. పాఠశాల కార్యదర్శి అమృలత, హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

అన్నదానం ప్రారంభం

వేల్పూర్: మండలంలోని అంక్సాపూర్ గ్రామంలో గల సంతమల్లన్న గుట్టపై ఆదివారం మల్లన్న దీక్ష స్వాములు అన్నదానం ప్రారంభించారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో గ్రామస్తులు నెలరోజుల పాటు సంతమల్లన్న దీక్ష పాటిస్తారు. ఈక్రమంలో ప్రతి ఆదివారం భక్తులకు అన్నదానం చేయాలని నిర్ణయించి ప్రారంభించారు.

అయ్యప్ప ఆలయంలో ఓనం వేడుకలు

నవీపేట: నవీపేట శివారులోని అయ్యప్ప ఆలయంలో ఆదివారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఓనం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహాన్ని అందంగా అలంకరించి, పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,800	వెండి (కిలో)	89,500
22 క్యారెట్స్	69,050		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	15	30
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నీసు	120	150	గోబిగడ్డ	20	40
కాకర	50	80	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	30	50
పాలకూర	90	140	కరివేపాకు	40	60
మెంతికూర	90	140	చామగడ్డ	40	60
కొత్తిమీర	150	200	గోరుచిక్కుడు	30	50
పుదీనా	70	90	చిక్కుడు	70	100
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సరిపోదా శనివారం - 1.15,7.15 ఉత్సవం(తెలుగు)- 4.20 35 చిన్నకథ(తెలుగు)-10.30
స్క్రీన్-2	భలే ఉన్నాడే -10.30,7.25 మత్తు వదలరా(తెలుగు)-1.30 ఎ.ఆర్.ఎం.3డీ(తెలుగు)-4.20 10.20
స్క్రీన్-3	35 చిన్నకథ - 10.50,1.50,7.30 మత్తు వదలరా-2(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ప్రేమికుడు(తెలుగు)-10.00 మత్తు వదలరా-2-1.30,7.45, 10.45 స్త్రీ(హిందీ)-4.30
స్క్రీన్-2	ఎ.ఆర్.ఎం.3డీ(తెలుగు)-12.15, 7.00 సరిపోదా శనివారం -3.25,10.10
స్క్రీన్-3	భలే ఉన్నాడే(తెలుగు)-10.25,7.30 చిన్నకథ కాదు(తెలుగు)-1.25,10.30 మత్తు వదలరా-2(తెలుగు)-4.30
స్క్రీన్ -4	ఉత్సవం(తెలుగు)-11.00,7.15 తుంబడ్(తెలుగు)-2.00 కళింగ(తెలుగు)-4.40
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	మత్తు వదలరా-2 (తెలుగు)
నటరాజ్	భలే ఉన్నాడే (తెలుగు)
విజయ్	ఎ.ఆర్.ఎం 3డీ (తెలుగు)